"బేరాలున్నప్పుడు."

"బేరాలెప్పుడంటావు ?"

"సీజన్‌లో."

"సీజనెప్పుడు ?"

"బేరాలున్నప్పుడు."

ఒళ్ళు మండిపోయింది నాకు. ఇంక నిగ్రహించుకోలేక పోయాను

"నీ పద్ధతేం బావుండలేదు"

"మీ పద్ధతి అంతకన్న బాగోలేదు."

ఆశ్చర్యపోయాను అప్పు తీసుకున్న వాడు యిచ్చిన వాడి ముందు వినయంగా వుండాలని, వుంటాడనీ నా ఉద్దేశ్యం. అప్పుడది జరగటంలేదు పెద్ద బాధగా వుంది నాకు

"అప్పు తీసుకున్నప్పుడు చూపే మర్యాద యిచ్చేటప్పుడు గూడా వుండాలయ్యా!"

"మర్యాద కెప్పుడూ లోటు లేదండి. కాని, మీరే నోటి కొచ్చినట్లు మాట్లాడు తున్నారు!"

"నేనా ?"

"అవును. మీరే! అప్పు యిచ్చినంత మాత్రాన మీరు యిష్టం వచ్చినట్లు

# కథ అడ్డం తిరిగింది!

మాట్లాడ వంటే యువతరం వాళ్ళు పడరండి మా కూ మానాభిమానా లున్నాయి. నడి రోడ్డు మీద నిలబెట్టి అడుగుతూ మర్యాద గురించి మాట్లాడు తున్నారు మీరు!"

కథ అడ్డం తిరిగింది! ఇంకేమన గలను ?

"డబ్బు తీసుకున్నప్పుడు ఏం చెప్పావు ? ఇప్పుడేం చేస్తున్నావు ? మాటన్న తర్వాత నిలబెట్టుకోవాలయ్యా! మానవజన్మ ఎత్తిన తర్వాత కాస్త నీతీ నిజాయితీ వుండాలి!" బాధ కోపం యిలా మాట్లాడించినాయి నన్ను

"నీతి, నిజాయితీ వుండబట్టే యింత సేపు మీ ముందు నిలబడి సమాధానం చెప్తున్నానండి అన్న మాటకి కట్టుబడి వుండాలనే యింకా మీకు అప్పు తీరుస్తానంటున్నాను లేకపోతే ఏనాడో మీకు నేనేమీ యివ్వనక్కర్లేదు అనేసి వుందును!"

గతుక్కుమన్నాన్నేను.

"మీరు నాకేమీ యివ్వలేదంటే ఏం చెయ్యగలరు మీరు ?" నిలేసి అడిగాడు

నిజమే! ఏం చెయ్యగలను ? అతనికి నేను అప్పుయిచ్చినట్లుగా సాక్ష్యాధారాలేవీ లేవు. ఇప్పుడే కాదు, అప్పుతీసుకున్న మరు క్షణంలోనే అతనామాట అనివున్నా నేనేమీ చెయ్యగలిగేవాణ్ణి కాను

మళ్ళీ నోరెత్తితే అంత మాటా వినాల్సి వస్తుందన్న భయంతో "సరే, నీ చేతిలో వున్నప్పుడే యివ్వు" అనేసి వెనక్కి తిరిగి వచ్చేశాను.

ఆటు తర్వాత నిర్భయంగా తిరగసాగాడు సుబ్బారావు. తరచు నాకు తారసపడుతూనే వున్నాడు అయినా గట్టిగా అడగలేక పోతున్నాను నేను.

'మీకు నేనేమీ యివ్వక్కర్లేదు!' అని అతనితో అనిపించుకుంటే – అంతటితో నా బాకీ చెల్లు. ఆ సంగతి గ్రహించిన వాడినై ఆ ప్రమాదం జరక్కుండా జాగ్రత్త పడుతూ ఏ నాటికైనా యివ్వకపోతాడా అన్న ఆశాభావంతో – నెలలు, సంవత్సరాలు ఎదురు చూస్తున్నాను –.


# క్యాన్సరు విముక్తి



నా పేరు అహల్యాబాయి. వయస్సు 45 సం.లు నాకు గర్భకోశ క్యాన్సర్ వచ్చినట్లు క్యాన్సరు నిపుణులు నిర్ణయించి 20 సార్లు కరంటు షాకిల్లు జరిపిరి. దీని వలన నాకు ఏమాత్రం సుఖము నివారణ లేదు. క్రింది కడుపులో ఒక బత్తాయి పండంత గడ్డ వుండెను. దాని ప్రాంతాన నొప్పి అధికంగా వుండ నడుము నొప్పి కూడ వుండెను. నా చికిత్స నిమిత్తం చిక్కడపల్లిలో వున్న డా. యం. బాబూరావుగారి దగ్గరికి వెళ్ళి మూడు మాసముల దాకా మందులు వాడినాను. పూర్తిగా ఆరోగ్యవంతురాలైనాను. నా కడుపులోని గడ్డ నాలుగు వారములలో పూర్తిగా కరిగి పోయినది. నేను ప్రస్తుతము 7 గురు పిల్లలతో, భర్తతో హాయిగా కాలం గడుపుచున్నాను. ఈ భయంకరమైన రోగము నుండి ఉపశమనం కలిగించిన డా. యం. బాబూరావు గారు నన్ను రక్షించినందుకు వారికెంతో ఋణపడి ఉన్నాను. క్యాన్సరు నిపుణులచే పరీక్షించుకున్నాను వారు పూర్తిగా నయమైనట్లు చెప్పిరి.

ఇట్లు **అహల్యాబాయి** W/O జయరాం, ఇంటి నెం. 10—3—3/74, మెహిదీపట్నం హైదరాబాదు—28

డాక్టర్ గారి అడ్రసు—డా. **యం. బాబూరావు**, క్యాన్సర్ ఇన్‌ఫర్మరి, ఇంటి నెం. 1—1—271/3, చిక్కడపల్లి, హైదరాబాదు—20

| చికిత్స చేయు స్థలములు | ఫోన్ | రోజులు |
|---|---|---|
| 1. హైదరాబాదులో | 64735 | ప్రతి గురువారము, శుక్రవారము |
| 2. మద్రాసులో — హోటల్ సుదారా, ఉస్మాన్ రోడ్, టి. నగర్, మద్రాసు—17 | 445164 | ప్రతి శనివారము ఆదివారము. |
| 3. కోయంబత్తూర్‌లో — చేరన్ ప్యాలెస్, గాంధీపురం, రైల్వే స్టేషన్ దగ్గర, కోయంబత్తూర్. | 30558, 30266 | ప్రతి సోమవారము ఉ 7 గం నుండి సా. 7 గం. |
| 4. బెంగుళూర్‌లో — హోటల్ బందావన్ యం. జీ. రోడ్, బెంగుళూర్—1 | 53271 | ప్రతి మంగళవారము ఉ 6 గం. నుండి సా 6 గం. |